8

# ఐక్య రాజ్యము

## సౌలు అభిషేకింపబడినది మొదలు రెహబాము సింహాసనం ఎక్కినంతవరకు, క్రీ.పూ. 1095-975 (1 సమూ. 11-31; 2 సమూ.; 1 రాజులు 1-11)

### I. పరిచయము - దైవ పరిపాలన.

**1. తొలి రూపము.** – సీనాయి వద్ద దేశంగా రూపుదిద్దబడినది మొదలు ఇశ్రాయేలు ఒక రాజ్యంగా ఉండింది. వారు దైవిక రాజ్యము, దేవుని రాజ్యం. దేవుడు వారికి నిజమైన రాజైయున్నా, మొదటిలో మోషే, మరియు యింకో భావంలో ప్రధాన యాజకులు, తరువాత న్యాయాధిపతులు ఆ రాజ్యానికి దేవుని ప్రతినిధులై ఉన్నారు. అయినా ఆదినుండి భూ సంబంధమైన రాజులను గూర్చిన ఆలోచన ఉన్నట్టుంది. రాజులు అబ్రాహాము సంతతివారై యుండాలి (ఆది. 17:16). రాజు కొరకైన చట్టాన్ని మోషే వ్రాసి ఉంచాడు (ద్వితీయో. 17:14-20).

పైగా, సమస్త దేశ జనులను ఆశీర్వదించు అబ్రాహాము యొక్క శ్రేష్ఠమయిన వాగ్దాన "సంతానము"ను భూ సంబంధమైన రాజు సరఫరా చేయబోతున్నాడు; గనుక, తరువాత ప్రవచనములో, మెస్సీయా దావీదు సంతానమై, దావీదు సింహాసనం మీద కూర్చుండ బెట్టబడతాడు.

**2. ఏకాధిపత్యమునకు మార్పు చెందుట.** – సమూయేలు జీవిత చివరి దినములలో, జనులు రాజు కావాలని అడుగుతారు (1 సమూ. 8 చూడు). రెండు కారణాలనుబట్టి వారు అడుగుతారు: అతని తరువాత అతని కుమారులు న్యాయాధిపతులుగా ఉండలేనిది, యుద్ధములో తమ చుట్టునున్న యితర దేశములవలె రాజు వారికి ముందుగా వెళ్లాలనే కోరిక. నిస్సందేహంగా యితర కారణాలు న్యాయాధిపతుల కాలంలో ఎదుగుతున్న అరాజకము, తమ్మునుగూర్చి చుట్టునున్న దేశములవారికి చులకన తనంలాంటివి ఉన్నాయి. వారి విన్నపం సమూయేలు హృదయాన్ని వివరించింది; పాక్షికంగా వారికి తనయెడల కృతజ్ఞతలేని తనం, అయితే ప్రధానంగా వారికి నిజముగా రాజైయున్న యెహోవా యెడల విశ్వాసంలేని తనాన్ని అది బయటపెట్టింది. వారు చేసిన పనికంటే వారి ఉద్దేశంలోనే పాపముంది. వారి మాట వినవలసిందిగా దేవుడతనికి ఆదేశించి, దేవుడైన యెహోవాపై నమ్మకముంచి, తాను ప్రక్కకు తప్పుకొని, ఏకాధిపత్యాన్ని ప్రవేశపెట్టాడు.

## II. సౌలు యొక్క ఏలుబడి.

## (క్రీ. శ. 1095-1055. 1 సమూ. 11-31.)

**1. సౌలు యొక్క ఎన్నిక.** – **ఎ. అతని ఏకాంతపు అభిషేకము.** – బెన్యామీను అనే అల్ప గోత్రమువాడైన కీషు కుమారుడు సౌలు. ఒకనాడు తన తండ్రి గాడిదలను వెదకుతూ, ప్రవక్తయైన సమూయేలును అతడు దర్శిస్తాడు. ఆ యింటర్వ్యూకు ప్రతిఫలముగా దేవుని ఆజ్ఞవల్ల సౌలు రాజుగా అభిషేకింపబడతాడు.

**బి. అతని బహిరంగపు ఎన్నిక.** – మిస్పాలో సమూయేలు జాతీయ సభను వెంటనే ఏర్పాటు చేస్తాడు. పవిత్రమైన చీట్లువేసిన పద్ధతిలా వారు ముందుకు సాగారు. చీటి సౌలుమీద పడింది, అతడు నమ్రతగా సామానులో దాగియుంటాడు. అతడు బయటకు రాబడినప్పుడు, మిక్కిలి గొప్పదైన తన సాటి జనులలో ఎక్కువ ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఎలాగైనా, కొందరు అతనిని "అప్రయోజకుడని" పరిహాసం చేశారు. సౌలు దానిని నిశబ్దంగా పోనిచ్చాడు, మరియు ఏదో ఒక రాజకార్యం చేయడంవలన గుర్తింపు పొందాలనే అవకాశం కొరకు అతడు వేచియున్నాడు.

**సి. అమ్మోనీయులను ఓడించడం.** – అతనికి అవకాశం త్వరలోనే వచ్చింది. అమ్మోనీయులు యాబేష్గిలాదును పట్టుకున్నారు. సరిహద్దుల దగ్గర ఉన్న ప్రజలు సౌలుకు విన్నవించుకున్నారు. కాడి ఎడ్లను పన్నెండు భాగములుగా నరికి ఒక్కొక్క ముక్క ఒక్కొక్క గోత్రమునకు పంపి, తనతోను సమూయేలుతోను చేరకుండువాడెవడో వాని ఎడ్లను తాను ఆ ప్రకారమే చేయుదునని సౌలు వర్తమానం పంపాడు. ఇశ్రాయేలీయులలో మూడు లక్షలమంది సౌలు పక్షంగా చేరారు. మరియు సౌలు శత్రువులమీద తటాలున పడగా పొట్టువలె వారు చెదరిపోయారు.

**డి. గిల్గాలులో పట్టాభిషేకము.** – సౌలు యొక్క విజయము వ్యతిరేకుల నోళ్లు మూయించింది, గిల్గాలులో ఏర్పరచబడిన గోత్రముల కూడికలో, జయధ్వనులతో అతడు ఇశ్రాయేలు రాజుగా కిరీటంతో అభిషేకింపబడ్డాడు.

**2. తాను నిరాకరింపబడేవరకు సౌలు పాలన.** – **ఎ. స్వతంత్రమునకై యుద్ధము.** – సమూయేలు క్రింద ఇశ్రాయేలు ఫిలిష్తీయులపై ఎబెనెజరులో విజయాన్ని సాధించింది కాని వారిమీద ఆధారపడియుండడాన్ని సంపూర్ణంగా పడద్రోయలేదు; మరియు, యిటీవల, ఇశ్రాయేలును నిరాయుధులనుగా చేసి, యింతకు ముందెన్నడూ లేనంత బిగువుగా బంధకాలను బిగించారు. తాను తన సింహాసనంమీద భద్రముగా ఉన్న తోడనే, చిన్నబుచ్చుతున్న ఈ ఆధారపడడాన్ని అంతమొందించడానికి అతడు తీర్మానించుకున్నాడు. మిక్మషువద్ద సాధించిన విజయం యుద్ధ సంఘటనలో ఘనంగా జ్ఞాపకం ఉంచుకో దగింది. సౌలు కుమారుడైన యోనాతాను, తన ఆయుధములు మోయువానితో కూడ, ఒక కొండ శిఖరాన్ని ఎక్కి, ఫిలిష్తీయులపై తటాలున పడి, వారిని తబ్బిబ్బు చేశారు. అలా భయపడినవారిని సౌలు సముద్రపు దరిని ఉన్న మైదానంవరకు తరిమాడు.

**బి. సౌలుయొక్క యితర యుద్ధాలు.** – అనేక జనములు ఇశ్రాయేలును ప్రతివైపునుండి ఒత్తుతూ ఉన్నారు. మోయాబు, అమ్మోను, ఎదోము, మరియు ఈశాన్య దిశగా ఉన్న

జోబా అనే సిరియా రాజ్యానికి విరోధంగాను విజయవంతమైన యుద్ధాలను చేశాడు.

**సి. సౌలు నిరాకరించబడడం.** – అనేకమంది మనుష్యులవలె సౌలును తన పదవినుండి దిగజారాడు. ఇశ్రాయేలు నిజమైన రాజుకు తాను కేవలం భూమి మీదనున్న ప్రతినిధియనే సంగతిని అతడు మరచిపోయాడు. అహంభావంతో, అతడు దేవుడైన యెహోవాకు నమ్మకముగా ఉండక అవిధేయుడయ్యాడు. అమాలేకీయులను నాశనం చేయడానికి పంపబడినప్పుడు, అగగు రాజును రక్షించి విజయ చిహ్నంగా తెచ్చుకున్నాడు సరిగదా, గొర్రెలలోను ఎడ్లలోను యెహోవాకు బలియనే సాకుతో బలిసినవాటిని తెచ్చుకున్నాడు. అవిధేయుడైన ఆ దినమునుండి అతడు దేవునికి సొంతం కాకుండ పోయాడు, సమూయేలుచేత విడిచిపెట్టబడ్డాడు.

**3. సౌలు తగ్గిపోవడం, దావీదు పైకిరావడం.** – సౌలుయొక్క మిగిలిన ఏలుబడి దావీదు చరిత్రలో ఇముడుతుంది. బహిరంగంగా కాకయే సమూయేలు దావీదును అభిషేకిస్తాడు; రాజుయొక్క కష్టాన్ని తీర్చడానికి పరిచారకుడుగా సౌలుయొక్క దర్బారుకు పిలువబడతాడు, తరువాత ఫిలిష్తీయులతో ఏర్పడిన యుద్ధంలో గొల్యాతును హతమార్చుతాడు; ప్రజాభిమానాన్ని, సౌలుయొక్క పిచ్చి అసూయను అతడు చవిచూస్తాడు. తన స్వహస్తాలతో సౌలు దావీదును చంప ప్రయత్నిస్తాడు; తన కుమార్తెనిచ్చి వివాహం చేయడం వలన అతనిని ఉరితీయాలని ప్రయత్నిస్తాడు; చివరిగా, దేశ బహిష్కరణ జీవితానికి అతని గురిచేసి, ఒక చోటునుండి మరియొక చోటుకు అతన్ని కొన్నిసార్లు తరుముతాడు. సౌలు దేవునిచే విసర్జింపబడినవాడై, తనకు కలుగబోయే యుద్ధంలో తన జయాప జయాలను గూర్చి వివరించడానికి ఏన్దోరులోని కర్ణ పిశాచి దగ్గర విచారణ చేస్తాడు. మరుసటి దినమున గిల్బోవ వద్ద యుద్ధములో, ఇశ్రాయేలు హతులయ్యారు, సౌలు కుమారులు చనిపోయారు, ఫిలిప్పీలో కాసియస్, బ్రూటస్‌ను పోలి సౌలు తన కత్తిమీద ఒరిగి ప్రాణాలు విడుస్తాడు. యాబేష్గిలాదు వద్ద ప్రకాశవంతంగా లేచిన సూర్యుడు గిల్బోవ పర్వతము వద్ద కాంతిహీనంగా క్రుంగిపోయింది.

**4. సౌలు ఏలుబడియొక్క విశేష లక్షణాలు.** – సౌలు పట్టణాలను నిర్మించినవాడుగాని, రాజకీయమైన నిర్వాహకుడుగాని, సాహిత్య పోషకుడుగాని, నిజమైన మతాన్ని పెంపొందింప జేసేవాడుగాని కాదు. అతడు సైనిక దురంధరుడు, తమ దేశం కూల్చివేయబడే సందర్భంలో ఇరుగు పొరుగు రాజ్యాల మధ్య తమ సైనిక బలం స్థిరం కావడానికి అతడెంతో కృషిని చేసాడు. ప్రజాభిమానం కావాలని అతడు కోరినవాడు. అయితే దైవికమైన రాజ్యంలో దేవుడైన యెహోవా యిష్టాన్ని నెరవేర్చడంలో నమ్మకంగా ఉండక, తన సొంత యిష్టాన్ని నెరవేర్చుకోబూనినందున, దేశ ఆదర్శం కొరకు, దేవుని హృదయానుసారునికి చోటు యిచ్చేలా అతడు తొలిగింపబడ్డాడు.

## III. దావీదు జీవితము, పరిపాలన.

## (క్రీ.పూ. 1055-1015. 1 సమూ. 16-31;

## 2 సమూ.; 1 రాజులు 1-11:11; 1 దినవృ. 11-29.)

**చరిత్రలో దావీదు స్థానం.** – పాత నిబంధన చరిత్రలో అబ్రాహాము, మోషే, దావీదు అనేవి మూడు గొప్ప పేర్లు. అబ్రాహాము స్థాపకుడు, మోషే ధర్మశాస్త్రాన్ని యిచ్చినవాడు, దావీదైతే అతి శ్రేష్ఠుడైన రాజు. దేశీయ శక్తిలోను, సౌభాగ్యంలోను అతని పాలనయందు శిఖరాగ్రమును చేరుకుంది. అయితే దావీదు రాజుకంటె అధికుడు; అతడు తన ప్రజలకు కవి. మోషే తరువాత, హెబ్రీ సాహిత్యంలో దావీదు జీవితము, అతని రచనలు అత్యధికమైన స్థానాన్ని ఆక్రమించాయి. అతని వ్యక్తిగతమైన జీవితాన్ని గూర్చి, పాత నిబంధనలో ఉన్న వ్యక్తులందరికంటె ఎక్కువగా మనకు తెలుసు. అతని జీవితంలోని సంఘటనలు మరియు పరిపాలన అయిదు భాగాల క్రింద చేర్చవచ్చు:

**1. సంభవం I. – బేత్లెహేములో కాపరి జీవితం.** – ఎ. జన్మ స్థలము, కుటుంబము. – బోయజు, రూతుల ముదిమనుమడును, యెష్షయి కుమారుడు దావీదు. రాజరికపు గోత్రంగా యాకోబు పితరులకు సంబంధించిన దీవెనయందు (ఆది. 49:8-12) పేరు పెట్టబడిన యూదా గోత్రానికి చెందినా, దాని ప్రత్యేకత నిలుపుకోడానికి అతడేమీ చేయలేదు. ఎలాంటి గుర్తింపూ లేని బేత్లెహేమను గ్రామంలో దావీదు పుట్టాడు. అతని ఆరంభ జీవితపు గృహమై ఉన్నందుకు గాను అది నిరంతర పవిత్రతను పొందలేదు. అతనికంటె ఉన్నతుడైన కుమారుడు జన్మించినందువల్లనే అయ్యింది.

**బి. అతని వృత్తి.** – దావీదు గొర్రెల కాపరి, దీనమయ్యిందే గాని, గౌరవపదమైన పిలుపు, అయినా అది ధైర్యానికిని, జాగ్రత్త కలిగి ఉండడానికిని పిలువబడుతుంది. తన మందను కాపాడడంలో, యువకుడుగా అతడు చేసిన కార్యాలలో సింహాన్ని, ఎలుగు బంటిని సంహరించడం అనేవి ఉన్నాయి. అతని కీర్తనలలో చాలావరకు బయట గొర్రెలను కాచుకునే జీవితపు జాడలు ఉన్నాయి.

**సి. బహిరంగంగా చేయబడని అతని అభిషేకం.** – సౌలు నిరాకరింపబడిన తరువాత, అతనికి వారసుడై యుండడానికి యెష్షయి కుమారునొకని అభిషేకించడానికి సమూయేలు పంపబడ్డాడు. ఏలీయాబు అనే అతని పెద్ద కుమారుడు కనపడగానే ఎంతో ముగ్ధుడయ్యాడు. హుందాగా కనిపించడం కాదు యథార్థమైన హృదయమే విశ్వాసానికి తగినదన్న విషయం సమూయేలు సహా ఆ సమయానికి మరచిపోయినట్టున్నాడు. సౌలు జనుల హృదయాను సారుడుగా ఉన్నాడు, అతడు కనిపించడంలో మిలిటరీ కథా నాయకుడుగా, మరింత ఎక్కువగా కనిపిస్తాడు . యెష్షయి కుమారులలో ఒకరి తరువాత మరొకరు ఇంటర్వ్యూలో నిరాకరింపబడ్డారు. దేవుడైన యెహోవా ఇశ్రాయేలుకు నిజమైన రాజు అనే దానికి నమ్మకంగా, "దేవుని హృదయానుసారుడై" ఉండే మనుష్యుడు అతడు ఒక్కడే. అతని అభిషేకం ఆంతరంగికంగా జరిగింది. బహుశా కుటుంబంలోని వాళ్లుకూడా దానిని ఎరగక పోవచ్చు.

**డి. సౌలుకు గాయకుడుగా.** – "ఆ దినమునుండి యెహోవా ఆత్మ దావీదు మీదికి

బలముగా వచ్చెను" (1 సమూ. 16:13). "యెహోవా ఆత్మ సౌలును విడిచిపోయి యెహోవాయొద్దనుండి దురాత్మయొకటి వచ్చి అతని వెరపింపగా" (1 సమూ. 16:14). దావీదు అభిషేకం తరువాత వ్యక్తపరచబడిన రికార్డు అలా జరిగినట్లు చెప్పుతుంది. ప్రాచీన కాలంనుండి సహజంగా ఉన్న ఆచారాన్ని బట్టి బాధపడుతున్న, చీకటిగానున్న సౌలు ఆత్మను సంగీతంతో విడిపించడానికి వారు యత్నించారు. యువకుడైన దావీదు అప్పటికి ప్రఖ్యాతి గాంచిన గాయకుడైయున్నాడు, గనుక రాజ దర్బారులో గాయకుడుగా ఉండునట్టు అతడు ఆహ్వానించబడ్డాడు. అయినా, దర్బారులో అతని ఉనికి తాత్కాలికమైనదో, లేక ఆయా సందర్భాలలో మాత్రమే ఉన్నదో అయ్యుండవచ్చు, ఎందుకంటె త్వరలోనే అతడు తన తండ్రి మందతో ఉన్నవాడుగా మనం అతణ్ణి మరల కలిసికొంటాం.

**ఇ. దావీదు గొల్యాతుతో యుద్ధం.** – సౌలు త్వరలోనే ఫిలిష్తీయులతో మరొక యుద్ధానికి వెళ్లవలసి వచ్చింది. ఒంటరి పోరాటంతోనే యుద్ధంయొక్క జయాపజయాలు తేల్చుకుందామని నలభై దినాలుగా గొల్యాతనే ఒక మహా బలశాలి ముందుకు వస్తున్నాడు, కాని అతనితో తెగించి యుద్ధం చేయడానికి ఇశ్రాయేలులో ఎవ్వరూ లేకుండా పోయారు. సైన్యంలో ఉన్న తన అన్నల వద్దకు ఏదో ఒక పనిమీద యువకుడైన దావీదు పంపబడ్డాడు, సవాలును అంగీకరిస్తాడు, దేవుడైన యెహోవాయందలి విశ్వాసంతో కవచంగాని ఆయుధాలుగాని లేకుండానే, తన వడిసెలతో ఆత్మ స్తుతి చేసికొనే ఫిలిష్తీయుని హత మార్చాడు. ఇశ్రాయేలుకు లభించిన ఘన విజయాన్ని జెనరల్ ఎంగేజ్‌మెంట్ వెంబడించింది. దావీదుయొక్క సాహస కృత్యానికి రెండు ఫలితాలు వచ్చాయి: సౌలు కుమారుడైన యోనాతానుయొక్క ఆత్మ దావీదుతో పెనవేయబడి, ప్రేమ పూర్వకంగా, నిలిచియుండే స్నేహాన్ని మరియు, సౌలు యొక్క సైనిక శిబిరంలో దావీదు సభ్యుడయ్యేలా అది నడిపించింది.

**2. సంభవం II. – సౌలు ఆస్థానంలో దావీదు జీవితం.** – **ఎ. సౌలుయొక్క అసూయ.** – సైన్యము యుద్ధమునుండి తిరిగి వచ్చినప్పుడు, స్త్రీలు తంబురల ఊరేగింపుతో – "సౌలు వేలకొలదియు, దావీదు పదివేలకొలదియు (శత్రువులను) హతము చేసిరనిరి" (1 సమూ. 18:7). తాను రాజుగా నిరాకరింపబడనున్నాడనియు, రాబోయే మనిషి దావీదే అయ్యున్నాడనియు అనుమానించ నారంభించాడు. "కాబట్టి నాటనుండి సౌలు దావీదుమీద విషపు చూపు నిలిపెను" (1 సమూ. 18:9).

దావీదు సద్భావంతో సహించాడు, ఎదుగుతున్న అతని ఖ్యాతి సౌలుకు అసూయాగ్నిని కలిగించింది. దావీదును చంపడానికి సౌలు మాటిమాటికి ప్రయత్నించడం; రెండుసార్లు తన సొంత చేతులతోను, తన దర్బారులోనివారు అతని చంపేలా కోరడంలోను; తన కుమార్తెయైన మీకాలుతో వివాహం జరిగించి ఉరియొద్ద జూచుటతోను, అలా జరిగించుటకు గాను వందమంది ఫిలిష్తీయులను కట్నంగా సంహరించగోరడంలోను దావీదును సౌలు చంపజూచాడు. ఈ శోధన కాలమంతటిలోను, యోనాతాను నమ్మకమైన స్నేహాన్ని దావీదుతో కొనసాగించాడు. అయితే చివరకు అతణ్ణి చంపడానికి తన తండ్రి స్థిరమైన ఉద్దేశాన్ని కలిగియున్నట్టు అతడెరిగి, తప్పించుకొని పారిపోయేలా దయార్థ

హృదయంతో సహాయపడ్డాడు.

**3. సంభవం** III. **– దావీదు దేశ బహిష్కరణ జీవితం.** – కొన్ని సంవత్సరాల వరకు దావీదుకు దేశ బహిష్కరణ జరిగేలా సౌలు అతణ్ణి తరిమాడు. అతడు స్నేహం చేసిన మనుష్యులచేత మోసగింపబడ్డాడు యోసేపువలె, మహా ఆల్ఫ్రెడ్ వలె, రాబర్ట్ బ్రూస్ వలె దుర్దశ అనే పాఠశాలలో అతడు రాజరికం కొరకు తర్ఫీదు చేయబడ్డాడు. సౌలు దర్బారునుండి పారిపోయిన తరువాత దావీదు ప్రత్యక్ష గుడారమున్నట్టున్న నోబును దర్శించి సముఖపు రొట్టెలతో పోషింపబడి, గొల్యాతు యొక్క ఖడ్గాన్ని పొందుతాడు. అక్కడనుండి ఫిలిష్తీయుల పట్టణమైన గాతుకు అంటే, గత తన ఎదిరియైయున్న గొల్యాతు పట్టణానికి వెళ్లతాడు. అక్కడ కూడా అతడు క్షేమంగాలేడు. ఎందుకంటే, అతి త్వరలోనే ఫిలిష్తీయులు అతని ఆచూకీని కనిపెట్టారు, మరియు అతడు యూదాకు పశ్చిమన ఉన్న అదుల్లాము గుహలో దాక్కుంటాడు. త్వరలో ధైర్యవంతులైన ఒక గుంపు అతని చేరుకుంటారు, అలాగున అతడు దేశ బహిష్కారులైన వారికి నాయకుడౌతాడు. భద్రతకొరకు వృద్ధులైయున్న అతని తల్లిదండ్రులను మోయాబునకు తోడుకొనిపోయి, మృత సముద్రానికి పశ్చిమ కొననున్న అడవి కొండల దేశానికి వస్తాడు. బలమైన ఒక చోటునుండి మరియొక చోటునకు సౌలు తరుముతునే ఉన్నాడు. రెండుసార్లు సౌలు దావీదు బలము క్రింద ఉన్నాడు; అయితే దావీదు ఉదార బుద్ధితో అతని ప్రాణాన్ని వదలివేస్తాడు. దేవుడైన యెహోవా అభిషిక్తునికి విరోధంగా అతడు తన చేతిని ఎత్తలేదు. దేవుని ఎన్నిక, అభిషేకము తనకు కలిగియున్నా, దేవుని సమయానికి అతడు బద్ధుడైయుంటాడు. ఈ కాలంలోనే ఒక సందర్భంలో దావీదు యోనాతానులకు ప్రేమతోకూడిన అనుబంధం జరుగుతుంది. పరిస్థితులు సహజమైన శత్రువులైయున్నట్టు కల్పించబడ్డాయి; అయితే అంతటి శౌర్యము గల ఆత్మల స్నేహ బంధాన్ని ఏ విరోధము తెంపలేదు. మరొకమారు దావీదు ఫిలిష్తీయుల యొద్దకు వెళ్లతాడు. వారి రాజైన ఆకీషు అతనిని దయగా చేర్చుకుంటాడు. కాని ఫిలిష్తీయుల సర్దారులు అతని నమ్మకాన్ని చెడగొట్టారు; మరియు, సౌలుతో వారికి జరిగిన చివరి యుద్ధంలో, తన స్వజనులకు వ్యతిరేకంగా యుద్ధములో పాల్గొనుమని ఆకీషు దావీదును కోరతాడు. చివరిగా, సౌలు యొక్క అపజయము, గిల్బోవలో అతని మరణము దావీదు సింహాసన మెక్కడానికి మార్గాన్ని తెరిచింది.

**4. సంభవం** IV. **– యూదాపై రాజు; సైన్య సంబంధం కాని యుద్ధం.** – ఈ (బందిపోటు దొంగ) దోపిడిగాడు ఏలాటి రాజు కానైయున్నాడు? హీనమైన విధానాలలో, వ్యక్తిగతంగా శత్రువులమీద పగతీర్చుకొనడం, సంపూర్ణంగా వారి ఆస్తులను స్వాధీనం చేసికొనడం ద్వారా ధనవంతుడవ్వడం ఒకటి. కాని "దేవుని హృదయానుసారుడైన మనుష్యుడు" అట్టివాడు కాదు. దేశ బహిష్కరణలోను పరదేశ నివాసిగానున్నప్పుడు సహితం అతడు కనుపరచిన ఆశానిగ్రహం, హుందాతనం అతడు రాజుగా ఉండదగిన విశేష లక్షణాలను కనుపరచింది. యుద్ధ భూమిలో సౌలును సంహరించానని చెప్పి తన వద్ద బహుమానం పొందుదామని తలంచి అబద్ధమాడిన అమాలేకీయుని సంహరించి, చనిపోయిన తన పోటీదారుని యెడల దయ చూపించాడు. సౌలు యోనాతానుల మీద ధనుర్గీతమొకటి చేశాడు. తాను దేశ బహిష్కరణము కావింపబడినప్పుడు తన సొంత

గోత్రమైయున్న యూదా వారి నాయకుల నమ్మకాన్ని చూరగొనడానికి దానిని భరించియున్నాడు, వారు యిప్పుడు అతనిని సత్వరమే రాజుగా గుర్తించారు. హెబ్రోను అనేది పితరుల కాలంనాటి పట్టణం. అక్కడ అబ్రాహాము జీవించాడు; ఇస్సాకు జన్మించాడు. అక్కడే మక్పేలా గుహ ఉంది; అబ్రాహాము, శారా, ఇస్సాకు, రిబ్కా, యాకోబు లేయాలు అక్కడే పాతిపెట్టబడ్డారు. భూ ఆక్రమణల కాలంలో కనానీయుల రాజ పట్టణాలలో అదియొకటి. ఇక్కడ దావీదు తన ముఖ్య పట్టణాన్ని నిలుపుకున్నాడు; ఇక్కడే యూదా జనులచేత అతడు బహిరంగంగా అభిషేకింపబడ్డాడు, మరియు యిక్కడ ఒకే గోత్రంమీద ఏడు సంవత్సరాలు పాలించాడు. తక్కిన గోత్రములవారు ఇష్బోషేతు అను సౌలు కుమారుని అనుసరించారు. అతడు బలహీనుడు, కేవలం పేరుకు మాత్రమే రాజు. అబ్నేరు అనే అతని సైన్యాధిపతి తన పక్షంగా కార్యాలు సాధించేవాడైయున్నాడు. యొర్దానుకు తూర్పు వైపునున్న మహనయీమును వారు తమ రాజధాని నగరుగా ఎంచుకున్నారు. వారి వెనుకనున్న పదకొండు గోత్రాలతో వారు పోటీగా మరొక రాజ్యాన్ని ఏడేండ్లు కొనసాగించారు. ఏడేండ్ల అంతః యుద్ధం జరిగిన పిమ్మట ఇష్బోషేతు అబ్నేరుతో తగవులు పడ్డాడు, దానితో అబ్నేరు దావీదు పక్షముగా చేరి, పన్నెండు గోత్రముల వారిని ఒకే పాలన క్రిందికి తేబూనాడు. అది అమలు పరచబడకమునుపే, దావీదు యొక్క సైన్యాధిపతియైన యోవాబు అబ్నేరును క్రూరంగా చంపాడు. అబ్నేరుపై ఉన్న అసూయతో అతడు ఆ కార్యం చేసినట్టున్నాడు. అబ్నేరు మరణంతో పోటీపడిన రాజ్యం కూలిపోయింది, విజయవంతంగా దావీదు ఇశ్రాయేలీయులందరిమీద రాజుగా నియమించబడ్డాడు.

**5. సంభవం** V. **– ఇశ్రాయేలు అంతటిపైన రాజు.** – హెబ్రోనులో దావీదు రెండవమారు బహిరంగంగా అభిషేకింపబడ్డాడు. గోత్రములన్నిటి మీద ముప్పైమూడు సంవత్సరాల పరిపాలన సహజంగా రెండు భాగాలుగా లేక కాలాలుగా చేయబడుతుంది.

**ఎ. హెచ్చగుతున్న అధికారం అభ్యుదయం.** – ఇది దేవునికి నమ్మకముగా ఉన్న కాలంగా పరిగణింపబడింది. దావీదు తన తొలి యత్నానికి కేంద్రంగా ఉండే రాజధాని నగరాన్ని ఏర్పరచుకొనడం. యెబూసు లేక యెరూషలేము కనానీయుల ప్రాచీన ప్రధాన నగరమై యుంది. యుద్ధ విజయాలు మొదటి రెండు సార్లు – ఒకటి యెహోషువ దినములలోనూ, మరోసారి న్యాయాధిపతుల దినములలోనూ ఆ పట్టణం పట్టబడింది; కాని యెబూసీయులు దాని దుర్గమును తమ స్వాధీనంలోనే నిలుపుకున్నారు, అందువలన పట్టణం వారితోనే ఉంది. దావీదు ఒక్కసారే దాన్ని వశపరచుకొని, మందసాన్ని అక్కడికి తరలించాడు, అలాగున దానిని అటు మతానికి యిటు రాజకీయానికిని రాజధాని నగరంగా ఏర్పరచుకొన్నాడు. దావీదు నాటనుండి అది హెబ్రీయుల పట్టణాలకు పట్టణమైయుంది. అయితే అతడు కనాను గోత్రాల్లో ఈ భాగాన్ని ఓడించడంతోనే ఆగలేదు. యుద్ధంలో సౌలు ఎంత గొప్పవాడో, దావీదు అంతకంటే యింకా ఎంతో గొప్పవాడు. తన యుద్ధ విజయాలను అతడు ఫిలిష్తీయులు, ఎదోమీయులు, మోయాబీయులు, అమ్మోనీయులు, మరియు సిరియనులమీద సాగించి, ఐగుప్తునుండి యూఫ్రటీసువరకు గల ప్రతి రాజ్యాన్ని తన అధికారం క్రిందికి తెచ్చాడు. ఫోనీషియ తన స్వాతంత్ర్యాన్ని నిలుపుకుంది, మరియు దాని రాజైన హీరాముతో అతడు స్నేహ సంబంధాలను పెట్టుకున్నాడు. అలాగున దేవుడు

అబ్రాహాముతో చేసిన వాగ్దాన నిబంధన దావీదు సామ్రాజ్య విస్తరణయందున్న భూ భాగమందు నెరవేర్చబడింది.

**బి. క్షీణదశ కాలము.** – దావీదు ఎంత గొప్పవాడైనా శోధనకు అతీతుడు కాడు. తన సైన్యములో సిపాయిగా ఉన్న ఉరియా భార్యయైన బత్షెబతో అక్రమ సంబంధాన్ని పెట్టుకొని, అతడు చంపబడునట్లు చేసి, బత్షెబను పెండ్లిచేసికొంటాడు. ప్రవక్తయైన నాతాను రాజును ఎదుర్కొని, అతని దోషము ఎంత ఘోరమయ్యిందో చిన్న గొర్రెపిల్లయొక్క ఉపమానం ద్వారా తెలియజేశాడు. ఏభై ఒకటవ కీర్తన దావీదు మారుమనస్సు యొక్క పరిపక్వపు ముఖ వైఖరియైయుంది. అయితే ఏ మారుమనస్సు కూడా తన నేరము యొక్క ప్రతిఫలములను తొలగించలేకపోయింది. నాటనుండి దావీదు జీవితాకాశము దురదృష్ట మేఘములతో కప్పబడింది. తన చెల్లికి కీడు చేసినందుకు ఒక కుమారుడు మరొక కుమారుని చంపాడు. తనకు ప్రియుడైన అబ్షాలోము తిరుగుబాటు చేసి నశించిపోగా, రాజుకు తన సింహాసనము, తన ప్రాణము పోయినంత పనియైయింది. తనకు నమ్మిన బంటుగా ఉన్న సైన్యాధిపతియగు యోవాబు తన పెద్ద కుమారుడైన అదోనీయ కుట్రయందు భాగం వహించాడు; మరియు తన తరువాత సొలొమోనుకు కిరీటం దక్కించవలసిన విషయంలో యిబ్బందిని ఎదుర్కొన్నాడు. తాను నలభై సంవత్సరాలు పాలించిన తోడనే మృత్యువు వెంబడించింది.

**6. దావీదు పరిపాలనలోగల విశేష లక్షణాలు.** – హెబ్రీయుల చరిత్రలో దావీదు ఏలుబడి బహు మహిమాయుక్తమైయుంది. బాహ్యమైన వైభవంలో సొలొమోను పాలన అధిగమించింది, కాని బలములోను, సౌభాగ్య ప్రథమ సూత్రాలలోను దావీదు పరిపాలన శిఖరాగ్రమును చేరుకున్నది.

**ఎ. అది సైనిక పాలనయై యుంది.** – ఈ కాలంలో తక్కువైన పశ్చిమ ఆసియా దేశాలను వాటికి వదలివేసి, ఐగుప్తు, అష్షూరు దేశాలు క్షీణించనారంభించాయి. శ్రేయస్సంతా సార్వభౌమత్వంలోనే ఉంది. గతంలో సౌలు సాధించిన ప్రకాశమానమైన విజయాలు దావీదుయొక్క యుద్ధ విజయాలతో గ్రహణం పట్టినట్టయ్యాయి. ఐగుప్తు నుండి యూఫ్రటీసువరకు దావీదు సామ్రాజ్యము వారి గొప్పతనాన్నంతా కప్పిపుచ్చింది.

**బి. అంతరంగ అభివృద్ధితో కూడిన కాలమైయుంది.** – దావీదు నర పాలకుడుగా జన్మించాడు, సహజమైన వ్యవస్థాపకుడు. రాజకీయ పరిపాలనను, పరిశ్రమకు సంబంధించిన సైన్యాలను అతడు నిర్వహించాడు. ప్రయోజన కరమైనవియు, నగిషీ కళలను అతడు ప్రవేశపెట్టాడు; ధాన్యాగారాలను, కోటలను అతడు నిర్మించాడు, అంతకంటే మిన్నగా, యెరూషలేమును విశాలపరచి, బలపరచాడు, అందులో రాజ భవనాన్ని కట్టించుకున్నాడు, "దావీదు పట్టణాన్ని" జాతికి గౌరవంగా చేశాడు.

**సి. అది సాహిత్యపు పరిపాలన.** – బైబిలులో అందమైన పద్యాలు, కీర్తనలు. వాటిలో శ్రేష్ఠమైనవి దావీదు కీర్తనలు. అయితే, దావీదు రచయిత మాత్రమే కాదు, పద్యకావ్యం మాత్రమే సాహిత్యం కాదు, యింకా ముందుకు మనం చూద్దాం. అన్నిటికంటె మించి

**డి. అది మత సంబంధమైన పరిపాలన.** – అతడు ఒక నేరం చేసినా, హృదయగతంగా దావీదు మత సంబంధమైన వ్యక్తి. దేవునియందలి విశ్వాసము, దేవునిపై నమ్మకత్వము,

దేవునియెడల కృతజ్ఞత – అనేవి తక్కిన రాజులనుండి అతని వేరు చేశాయి, వీటితో శక్తివంతంగా ఆ దేశముపై ముద్రవేశాడు. ఫిలిష్తీయులు పట్టుకొని తిరిగి పంపివేసిన నాటనుండి కిర్యత్యారీములో ఉన్న పరిశుద్ధమైన మందసమును అతడు యెరూషలేమునకు తరలించాడు. జాతీయ మత జీవితాన్ని అతడు వేగముగ కదిలించి, అది ఎన్నడు లేనంత అత్యున్నతమైన స్థాయికి వచ్చేలా నిర్వహించాడు. దేవాలయ నిర్మాణం స్వయంగా చేయడానికి దేవునిచే నిషేధింపబడినా, దానికి కావలసిన సంసిద్ధతనంతా కావించాడు. అద్వితీయ సత్యదేవునియందు అతడు కనుపరచిన ఉత్సాహకరమైన భక్తికి దావీదు రాజులందరికి ఆదర్శ ప్రాయుడయ్యాడు. "అతడు దావీదు మార్గములయందు నడిచెను"; "అతడు దావీదు నడచిన మార్గములయందు నడువలేదు"; అనే మాటలతో దావీదు తరువాత వచ్చినవారిని చరిత్రకారుడు పొగుడుతాడు లేక ఖండనం తెలియజేస్తాడు. నీతియందు భూలోకమంతటిమీద ఏలుబడి చేసే మెస్సీయాకు అతడు అత్యున్నతమైన పోలికగా నిలుస్తాడు.

## IV. సొలొమోను పరిపాలన, శీలము.

### (1 రాజులు 2-11; 2 దినవృ. 1-9.)

**1. సొలొమోను పదవిని పొందుట, పరిపాలనాధికారము.** – "ఐశ్వర్యంలో పుట్టిన" హెబ్రీయుల తొలి రాజు సొలొమోను. చరిత్ర అంతటిలో వారసత్వం అనేది బాధాకరమైన ప్రశ్న. వెవ్వేరు భార్యలవలన దావీదుకు యిరవైకంటే ఎక్కువమంది కుమారులున్నారు. అమ్నోను, అబ్షాలోములు మనం చూచినట్టే ఘోరమైన చావులు చచ్చారు. పెద్ద కుమారులను వదలి, తన తరువాత వచ్చేలా దావీదు సొలొమోనును ఏర్పరచుకున్నాడు. ఇలాటి ఏర్పాటు సొలొమోను తల్లియైన బత్షెబాయెడల కనుపరచిన పక్షపాతం కావచ్చు, లేదా సొలొమోనుకు కిరీటం పెట్టకోరుకున్నా, అతని మరణ సమయమున నెమ్మదిగానే సొలొమోను వారసుడయ్యాడు. అదోనీయ పక్షంగా మరొక కుట్ర ప్రత్యక్షమైనప్పుడు, అటు యోవాబు అదోనీయులను సొలొమోను చంపనాజ్ఞాపించాడు. ఆ విధంగా తన తండ్రి విశాలమైన రాజ్యానికి ఎదురులేని ఏలికగా అతడు నిలిచిపోయాడు. తన నలభై సంవత్సరాల పరిపాలనాకాలంలో లోపలనుండి సమస్యలు గాని, వెలుపటనుండి యుద్ధాలుగాని అంతరంగపు అభివృద్ధి కొరకైన తన ఏర్పాట్లతో జోక్యం లేకుండ ఉన్నాయి.

**2. సొలొమోను యొక్క జ్ఞానయుక్తమైన కోరిక.** – సొలొమోను రాజైన తోడనే గిబియోనులో మత సంబంధమైన పండుగను ఘనంగా ఆచరించాడు, అది యెరూషలేము నకు ఏడు మైళ్లు ఉత్తరంగా పాత ప్రత్యక్షపు గుడారం ఎక్కడ ఉందో అక్కడ యిది జరిగింది. సామ్రాజ్యం యొక్క భారము ఆ యౌవన హృదయం మీద ఉన్నట్టుంది. ఎందుకంటే, ఆ రాత్రియందు కలలో దేవుడు అతనికి ప్రత్యక్షమై తాను ఏమి అడిగినా యివ్వడానికి సిద్ధంగా ఉన్నాడు; వాస్తవంగా అది అపాయకరమైన స్వాతంత్ర్యమని మనకు తోస్తుంది. సామాన్య మనస్సుల అల్పమైన ఉద్దేశాలను అధిగమించి, తన ప్రజలను ఏలడానికి జ్ఞానం కావాలని సొలొమోను కోరాడు. "జ్ఞానాన్ని కోరడంలో అతడు తన

జ్ఞానాన్ని ప్రదర్శించాడు"; తన సమకాలికులందరిని మించిన జ్ఞానము అతనికి ప్రసాదించబడింది. అభ్యాస సిద్ధంగా జరిగిన తీర్పుల్లో అతని జ్ఞానము యొక్క ఉదాహరణలు యివ్వబడ్డాయి (1 రాజులు 3:16-28), విజ్ఞాన సంబంధమైన తెలివిలోను, సాహిత్య నైపుణ్యతలోను అది గోచరిస్తుంది (1 రాజులు 4:29-34). తన మూడువేల సామెతలలో, వెయ్యికంటె తక్కువైనవి మనకు లభ్యమౌతున్నాయి; మరియు వెయ్యింటిలో ఒకటియు, తన పాటలలో అయిదు మాత్రమే భద్రపరచబడ్డాయి, (తనకు ఆరోపింపబడిన కీర్తనలు 72, 128 మనం అందులో చేర్చనట్టయితే) అనేకమైన పరిపాలనా బాధ్యతలు, గొప్ప భవన నిర్మాణ కార్యక్రమానికి మధ్య యిలాటి సాహిత్యపు కార్యక్రమం జరిగిందంటే, చాల హెచ్చు స్థాయిలో ఉన్న వివేకముగల జీనియస్సైయుండవచ్చు. "అతని జ్ఞానపు మాటలు తెలిసికొనుటకై అతని జ్ఞానమును గూర్చి వినిన భూపతులందరిలో నుండియు జనులందరిలో నుండియు మనుష్యులు సొలొమోను నొద్దకు వచ్చిరి" (1 రాజులు 4:34), షేబ దేశపు రాణి, "ఉన్నదానిలో సగమైనను నాతో చెప్పబడలేదని" (1 రాజులు 10:7) పలికిన మాటలు అక్షరార్థంగా గ్రహింపబడ్డాయి.

**3. సొలొమోను దేవాలయము.** - యౌవనుడైన రాజు చేయవలసిన పనులలో ఒకటి దేవాలయ నిర్మాణం. దావీదు ప్రణాళికను స్వీకరించి, దానికొరకై విస్తారమైన సంసిద్ధతను గావించాడు. తూరు రాజైన హీరాముతో తనకున్న బాంధవ్యంవలన లెబానోను నుండి దేవదారు మ్రానులును, నిపుణులైన పనివారును లభించారు. నిర్మాణానికి ఏడు సంవత్సరాల కాలం పట్టింది. ప్రధానమైన బిల్డింగ్ ముప్పైకి తొంభై అడుగులు (30' x 90'). (అంటే, ప్రత్యక్ష గుడారానికి రెండంతలు) అన్య దేవతల గుడులకును, క్రైస్తవ కెథోడ్రల్స్ కన్న తక్కువ సైజులో ఉన్నా, దాని ధనాధిక్యతకు మాత్రం ఏదీ పోటీ పడలేదు. అది బంగారు రేకుతో పొదగబడింది. దాని వెల ఆరువందల మిలియన్ల డాలర్లుగా అంచనా వేయబడింది. అందులో ఉన్న అత్యధికమైన వ్యత్యాసమేమంటే, అదృశ్యుడగు దేవునియొక్క దృశ్యమైన స్వరూపం లేకపోవడమే. భయంకరమైన విగ్రహారాధనతో నిండుకొనియున్న ఆ కాలంలో, ఉత్కృష్టమైన ఆత్మ సంబంధపు స్థితికి నిదర్శనంగా అది నిలిచింది. "నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు; ఆకాశ మహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు; నేను కట్టించిన యీ మందిరము ఏలాగు పట్టును?" (1 రాజులు 8:27). "నీవు ఆకాశమను నీ నివాసస్థలమందు విని" (1 రాజులు 8:39). ప్రతిష్ఠించిన ప్రార్థనలో ఈలాటి ఘనమైన భావాలు సొలొమోనుచే వ్యక్త పరచబడ్డాయి. దేవాలయ నిర్మాణ కార్యక్రమం ముగించడం, జాతీయ రాజధాని నగరమనే దావీదు యొక్క ఆదర్శాన్ని నెరవేర్చడమే ఔతుంది. జాతికి చేయవలసిన పని సైన్య సంబంధమైనది కాదు, కాని ఆత్మసంబంధమైన ప్రభుత్వము; భౌతిక సంబంధమైనది కాదు, కాని నైతిక వైభవమైయుంది. భౌతికమైన శక్తుల యొక్క హద్దు, ఆత్మసంబంధమైన ఉద్దేశాలను నెరవేర్చే చోట ఆగి, జాతీయ ఆదర్శాన్ని యథార్థముగా గుర్తించ గలగాలి. నెబుకద్నెజరుచేత నాశనం చేయబడేవరకు, మొదటి దేవాలయము నాల్గువందల సంవత్సరాలు నిలిచింది.

**4. సొలొమోను యొక్క యితర కట్టడాలు** - సొలొమోను యొక్క పరిపాలన

హెబ్రీయుల శిల్ప కళలో ఆగష్టన్ యుగం వంటిది. "వెండిని రాళ్లంత విస్తారముగా వాడుక చేసెను; దేవదారు మ్రానులను షెఫేలా ప్రదేశమందున్న మేడి చెట్లవలె విస్తరింపజేసెను" (1 రాజులు 10:27). అతడు తన కొరకు ఒక అపారమైన రాజ భవనాన్ని నిర్మించుకున్నాడు, మరియు తనకు నిజమైన రాణిగా భావింపబడిన ఫరో కుమార్తెకు ఒకటి కట్టాడు, మరియు తన సామ్రాజ్యంలో అనేకమైన పట్టణాలు, కోటలను అతడు కట్టించాడు. వాటిలో అతి ప్రఖ్యాతిగాంచినది, రోమీయుల దినాల్లో పాల్మయిరావంటి టాడ్మోర్.

**5. సొలొమోను యొక్క వర్తకము.** – మొదటిగా హెబ్రీయులు గొర్రెలు, పశువుల మందలను మేపుకునే జనం. ఐగుప్తులో, కాలం జరిగిన పిమ్మట, వారు వ్యవసాయ దారులయ్యారు. ఇప్పుడు, తొలిసారిగా, వారు వర్తకాన్ని సాగించే జనులయ్యారు. తూరులో ఉన్న బాంధవ్యం ద్వారా, స్పెయిన్‌లో ఉన్న తర్షీషువరకు మధ్యధరా సముద్రం మీదుగా తమ వ్యాపారాన్ని కొనసాగించారు; ఎర్ర సముద్ర తీరముననున్న ఓడరేవుల ద్వారా హిందూ దేశంతో ఎక్కువగా వ్యాపారాన్ని జరిగించారు. తమ పొరుగువారైన ఫొనీషియనులు, ఐగుప్తీయులు, అరేబీయులతో కూడా తమ వస్తువులను మారకం చేసికొంటూ వచ్చారు.

**6. సొలొమోను యొక్క భ్రష్టత్వం.** – కొన్ని జీవిత చరిత్రలే సొలొమోనులా నిరాశను కలిగిస్తాయి. అతడు సామాన్యులైన రాజుల స్థాయికి ఎన్నడూ దిగజారలేదు గాని, తన యౌవనకాలపు గంభీరమైన వాగ్దానాలను తరువాత కాలంలో నెరవేర్చలేక పోయాడు.

**ఎ. రాజుయొక్క చట్టాన్ని అతిక్రమించాడు.** – రాజులకు సంబంధించిన చట్టాన్ని మోషే ద్వితీయో. 17:14–20ల్లో నిలిపాడు. మూడు మార్గాల్లో సొలొమోను దానిని అతిక్రమించాడు: (1) గుర్రాలను అధికంగా చేసికొనడంచేత (1 రాజులు 10:26), అది సైనిక సిబ్బందిపై ఆధారపడడానికి గురుతైయుంది; (2) తన అంతఃపురం వెయ్యిమందితో నిండేలా భార్యల సంఖ్యను అధికం చేయడంచేత; (3) జనులను నిరుపేదలను చేసేదై యున్నట్టి – వెండి బంగారములను తన కొరకు ఎక్కువగా కూర్చు కొనడంచేత. వీటితో పాటు అతడు –

**బి. దైవిక ఏలుబడియొక్క ప్రాథమిక చట్టాన్ని ఘోరంగా మీరాడు.** – "నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు" (నిర్గమ. 20:3) అనేది మొట్ట మొదటి ఆజ్ఞ. పరిశుద్ధంగా దాని నాచరిస్తామనే వాగ్దానం జరిగింది. ఆ దేశపు ధ్యేయం పని, లోక వ్యాప్తంగా ఉన్న అతి దేవతారాధనను నెట్టివేసి, పవిత్రమైన ఆత్మ సంబంధపు ఆరాధనను నెలకొల్పవలెనన్నదే; ఆ దేశపు మనుగడకు అంతకంటె తక్కిన కారణం లేదు. "సొలొమోను వృద్ధుడైనప్పుడు అతని భార్యలు అతని హృదయమును ఇతర దేవతల తట్టు త్రిప్పారు" (1 రాజులు 11:4).

**సి. జాతీయ బలహీనత మరియు క్షీణత యొక్క ప్రథమ సూత్రాలు.** – రాజులపట్ల ఉన్న చట్టం, రాజ్యంపట్లనున్న చట్టాలను అతిక్రమించడమే బలహీనతకు మూల సూత్రాలుగా రుజువు చేయబడ్డాయి. అవే తన యింటిమీదికి దేవుని తీర్పును తెచ్చాయి. జరుగబోయే విభజన అనే వినాశనం అతనికి బయలుపరచబడింది. మరియు అతని తరువాత జీవితం అసంతృప్తిని కనుపరచింది, వెలుపలనున్న సామంత రాజ్యములు విశ్రాంతిని లేక నెమ్మదిని

లేకుండ చేశాయి. ఘోరమైన తిరుగుబాటు అంతగా జరగక పోయినా, సొలొమోను తన దీర్ఘకాలపు ఏలుబడిని శాంతియుతంగానే ముగించాడని చెప్పవచ్చు.

## V. ప్రవక్తల ఉన్నతి.

తన కాలంలోనూ, అనంతర శతాబ్దాలకూ మోషే వైభవోపేతుడుగా నిలిచాడు. యెహోషువ సమూయేలుల మధ్య ఏ ప్రవక్తయు లేదు. సమూయేలుతోను, రాజరికంతోను ప్రవక్తల యుగం ప్రారంభమౌతుంది. ప్రవక్త రాజుకు అవసరమైన ప్రతి రూపమైయుంటాడు; మరియు సమూయేలు సౌలు దినములనుండి, సహజ శృంగారమైన అతని రూపం, మరియు వర్తమానం పాత నిబంధన రచన ముగిసేవరకు అరుదుగా అవసరమౌతుంది. మొత్తంమీద సమూయేలు సౌలుకంటె ఎక్కువ ప్రాముఖ్యమైన వ్యక్తియై ఉంటాడు. దావీదు తానే గొప్ప ప్రవక్తలలో ఒకడైయున్నా, ప్రవక్తలచేత ఎడతెగకుండ సలహాలివ్వబడుతూ, హెచ్చరింపబడుతూ, గద్దింపబడుతూ ఉండేవాడు. సొలొమోను కాలంలో ప్రవక్తలు ప్రాముఖ్యత లేని పాత్ర వహించినట్టున్నారు. (ఒకరు తనకు సన్నిహితంగా ఉన్నట్టు కన్పించినా). ఆ కాలపు ప్రవక్తలు: సమూయేలు, గాదు (1 సమూ. 22:5; 2 సమూ. 24:11), నాతాను (2 సమూ. 7:2–17; 12:1–12; 1 రాజులు 1:8–24), ఇద్దో (2 దినవృ. 9:29; 12:15; 13:22), అహెయ (1 రాజులు 11:29–39; 2 దినవృ. 9:29). వీరి ఉపదేశములలో యిక్కడ కొంచెం అక్కడ కొద్ది ముక్కలు, నాతాను ఉపమానం వంటివి చరిత్రలో చేర్చబడినవి తప్ప మరేవియు మనవరకు రాలేదు.

## VI. ఆ కాలపు సాహిత్యం.

తొలినాటి హెబ్రీ సాహిత్యం యొక్క డేట్ యివ్వడం అసాధ్యం. మోషేకు పూర్వం పితరులు డాక్యూమెంట్స్‌మీద ఆధారపడియుండకపోవచ్చు. లెమెకు యొక్క “కత్తి పాట” (ఆది. 4:23, 24), సంఖ్యా. 21:12–17, 27–30ల్లో కన్పించే పద్యపు తునకలు చాల ప్రాచీన పద్యపు కూర్పులను సూచిస్తాయి. యెహోషువ పుస్తకం సమూయేలు కాలంలో వ్రాయబడి యుండవచ్చు, యిప్పుడు లేని, “యాషారు గ్రంథంనుండి” కోట్ చేయబడింది. దావీదు దినములనుండి ఎక్కువైన చరిత్ర సాహిత్యం వెలసింది. అది ప్రాచీన సామ్రాజ్యాలైన ఐగుప్తు, లేక కల్దీయ, అష్షూరులు మనకు యిచ్చిన దానంతటికంటె మించినది దావీదు కాలంలో వచ్చింది. తన పరిపాలన కాలంలోనే రూతు, న్యాయాధిపతులు వచ్చి యుండవచ్చు. ఈ కాలంలోని యితర చరిత్ర రచనలు “సమూయేలు చరిత్ర,” “నాతాను చరిత్ర,” “గాదు చరిత్ర” (1 దినవృ. 29:29), మరియు “సొలొమోను కార్యముల గ్రంథం” (1 రాజులు 11:41). యిప్పుడు ఈ పుస్తకాలు లేవు. అయితే మన సమూయేలు, రాజుల గ్రంథాలకు అవి ఆధారాలై ఉండి ఉంటాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. అయితే పద్య కావ్యం, “జ్ఞాన” సాహిత్యం దావీదు సొలొమోను కాలంలో ఉధృతమైనట్టు ప్రత్యేకంగా చెప్పవచ్చు. కీర్తనలలో 72 దావీదుకు ఆరోపించబడ్డాయి, రెండు (డెభై రెండవ, నూట

యిరవై ఎనిమిదవ) కీర్తనలు సొలొమోనుకు ఆరోపించబడ్డాయి. దావీదు రచనల్లో ఉన్న ఆత్మసంబంధమైన తీవ్రత సొలొమోను రచనల్లో కోల్పోతుంది; కాని ఊహా జనకమైన శక్తిని, కళా సంపద గల ముగింపును యిస్తుంది. సామెతలు, ప్రసంగి, పరమగీతములు ప్రధానమైన రచనలు.[1]

సూచన

[1]ప్రసంగి తరువాత కాలానికి చెందినవై యుండవచ్చు.